05ATP29_05ATP29.qxd 29-10-2025 PM 10:48 Page 1



## రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్‌పి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడిపత్రి రూరల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. అలాగే అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ప్రారంభించారు. ఇందులో భాగంగా అనంతపురం ప్రభుత్వాసుపత్రి వైద్యుల సహకారంతో మెడికల్‌క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా 50 మంది పోలీసులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

## స్వతహాగా ఎదుగుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలి




బి మార్ట్‌ను సందర్శిస్తున్న విద్యార్థులు

**యల్లనూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ స్వతహాగా ఎదుగుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని ఎంఇఒ-1 చంద్రశేఖర్, ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, స్థానిక జెడ్‌హెచ్‌ఎస్ తిమ్మంపల్లి ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఒకేషనల్ కోర్స్ రిటైల్ సబ్జెక్టులో భాగంగా విద్యార్థులు పులివెందుల సూపర్ మార్కెట్ (బిమార్ట్)ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు వ్యాపార రంగంలోని మెలకువలను, క్యాషియర్ విధులు, నూతన జిఎస్‌టి వలన వచ్చిన మార్పులను తెలియజేశారు. ఈ ఇండస్ట్రియల్ విజిట్‌ను పాఠశాల పిడి బాలమధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్లు ఘనంగా నిర్వహించారు.

## పొంచి ఉన్న ప్రమాదం

**-అధికారులు చెప్పినా పట్టించుకోవడంలేదు -మాటవినని ఇంటి యజమాని**



పాడుబడిన ఇళ్లు

**అమడగూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

అమడగూరు పంచాయితీ ఏ.కొత్తపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిలో ఓ వ్యక్తికి చెందిన పాడుబడిన ఇంటిలో విషపురుగులు చేరడం వలన చుట్టుపక్కల ఉన్నటువంటి చిన్నారులకు జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విషయం పంచాయతీ అధికారులకు వివరించగా ఓ ఉన్నతాధికారి ఆ ఇంటి యజమానితో మాట్లాడినా అధికారి మాట లెక్కచేయడం లేదని దీంతో పసి పిల్లలను బయట పంపడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే విషపురుగులు బయటికి రావడంతో ఇంటి యజమానికి ఎంత చెప్పినా వినటం లేదని దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పాత భవనాన్ని తొలగించాలని చుట్టుపక్కల ఉన్న చిన్న పిల్లల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. చిన్నపిల్లలకు ఏమైనా ప్రమాదం జరిగిందంటే ఆ ఇంటి యజమాని కారణమని వారు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా పది రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని దీనిపై అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని పాడైపోయిన భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. లేకపోతే పోలీస్ అధికారులు, జిల్లా అధికారులకు తెలియజేసి ఇంటి యజమానిపై ఫిర్యాదు చేస్తామని చుట్టుపక్కన ఉన్న కుటుంబాలవారు పేర్కొంటున్నారు.

## జాతీయ త్రో బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన రంజిత్ కుమార్

**- విద్యార్థిని అభినందించిన తల్లిదండ్రులు, బంధువులు. నాయకులు.**

**అనంతపురం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**




విద్యార్థులను సన్మానిస్తున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తదితరులు

అనంతపురం జిల్లా గాండ్ల సంఘం మహిళా అధ్యక్షురాలు లలితమ్మ రామ్మోహన్ కుమారుడు రంజిత్ కుమార్,గుజరాత్ లో నిర్వహించిన 33 వ జూనియర్ బాలుర జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి,జిల్లాకు, అనంత రూరల్ మండలానికి, రాచానపల్లి పంచాయతీకి పేరు తీసుకురావడంతో అటు విద్యార్థి తల్లి దండ్రులు లలితమ్మ రామ్మోహన్, పెదనాన్న జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు దంపతులు, టిడిపి జిల్లా నాయకుడు రాయల్ మధు, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు ఉశామ్మ, బంధుమిత్రులు కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా అనంత రూరల్ మండలం రాచన్నపల్లి పంచాయతీ పరిధిలోని ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యనభ్యసించే ముగ్గురు బాలురులు, మరియు ముగ్గురు బాలికలు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, అటు తల్లిదండ్రులకు, ఇటు కోచ్ తోపాటు పాఠశాలకు ఎంతో పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మరింత ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరుకోవడంజరుగుతుందన్నారు. పోటీలు ముగించుకొని విచ్చేసిన విద్యార్థులు రంజిత్ కుమార్ , ప్రభు వరమ్ నాయక్, సాజిద్ హుస్సేన్, బాలికల విభాగంలో దర్శితారెడ్డి, ఎం.ప్రీతి, హర్షిత కు బుధవారం అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ బిఎన్ఆర్ కాలనీలో రంజిత్ కుమార్ తల్లిదండ్రులు, పెదనాన్న రెడ్డివారి నెహెమ్యా నాగరాజు దంపతులు, కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. తల్లిదండ్రులు లలితమ్మ రామ్మోహన్, జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు దంపతులు, టిడిపి జిల్లా నాయకులు రాయల్ మధు, బంధువులు ప్రతిభ కనిపించిన విద్యార్థులకు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. జాతీయ త్రో బాల్ పోటీల్లో ఏరా పాఠశాల విద్యార్థులుబాలుర విభాగంలో మూడవ స్థానం, బాలికల విభాగంలో నాల్గవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైవసం చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు,త్రో బాల్ కోచ్ రాజు, సరళ ఎంతో ప్రోత్సాహం, పాఠశాల చైర్మన్ అరుణ్ కుమార్ రెడ్డి సహకారం ఎంత ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, ఆ క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని తెలియజేసి విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల ఇంతటి ప్రతిభ కనపరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 32వ వార్డులో మనం మన తాడిపత్రి



వార్డులో సమస్యలను తెలుసుకుంటున్న కమీషనర్, కౌన్సిలర్

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పట్టణంలోని 32వవార్డులో బుధవారం మనం మన తాడిపత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణాభివృద్ధికై చేయవలసిన పనులు, చేయకూడని పనులను ప్రజలకు వివరించారు. అలాగే వార్డులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, 32వవార్డు కౌన్సిలర్ మంగపట్నం లక్ష్మీదేవి, లచ్చి, విజ్జి, వైస్ చైర్మెన్ అరుణ, షేక్షావలి, తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల తీరు మారాలి

**- వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి**

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న విఆర్ రామిరెడ్డి

ఎమ్మెల్యేల తీరు మారాలని విఆర్ రామిరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యకర్తల గురించి విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకుల ఎనలేని కృషి లేకుంటే ఏ ఎమ్మెల్యే అయినా గెలవడం అసాధ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలన్నా, దేశ ప్రధానమంత్రి అవ్వాలన్న కార్యకర్తలే మూలాధారమన్నారు. కానీ ఇవాళ కార్యకర్తలు ఎమ్మెల్యేల చేతుల్లో బలి పశువులవుతున్నారన్నారు. ఏరు దాటిన తరువాత తెప్పను తగిలేసినట్లు వుంది ఈనాటి కార్యకర్తల పరిస్థితి అని గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం సంపదలు సృష్టించుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతున్నారని ఏదో కొందరి కార్యకర్తలకు మాత్రమే అర కొర సాయం చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈనాడు కార్యకర్తలు అందరూ ఆర్థికంగా, మానసికంగా ఎంతో నలిగిపోతున్నారన్నారు. సభ్య సమాజంలో పార్టీ కార్యకర్తలకు విలువలు పెంపొందించాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ అధ్యక్షులు ద్వారా గుర్తింపు కార్డులు విధిగా ఏర్పాటు చేయించాలని, కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి కార్యకర్తల "వెల్ఫేర్ స్కీములు" ఏర్పాటు చేయించి ఆర్థికంగా నలిగిపోతున్న కార్యకర్తలందరినీ ఆదుకోవాలని ఆయన తెలియచేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి నమోదు ప్రక్రియ




ఎన్‌సిసికు ఎంపికైన విద్యార్థులు

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌సిసి నమోదు ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. కళాశాల ఎన్‌సిసి విభాగాధిపతి డాక్టర్ బి.చెన్నారెడ్డి నేతృత్వంలో ఎంపికను నిర్వహించారు. అనంతపురంలోని ఆరవ ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన సైన్యాధికారి కైలాష్ బంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికకు పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పలు రకాల దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించి 15 మంది బాలురను, 9 మంది బాలికలను ఎన్‌సిసి మొదటి సంవత్సరానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత మాట్లాడుతూ.. ఎన్‌సిసి సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కోఆర్డినేటర్ డా.బిఆర్.చెన్నారెడ్డి మ ఆట్లాడుతూ.. ఎన్‌సిసి సౌకర్యం కలిగిన ఏకైక కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఎన్‌సిసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌సిసి స్ఫూర్తితో విద్యార్థులు సైన్యంలో చేరి దేశ సేవ చేయాలని కైలాష బంకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది డా.శ్రీనివాసులు, డా.నాఫ్రిన్, షాహిది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాం

**- జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప**



జిల్లా విద్యాధికారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసమని సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కదిరి డివిజన్‌కు సంబంధించి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు అండర్-14, 17 విభాగాల్లో ఛెస్, యోగా, షటిల్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలు ప్రారంభోత్సవానికి సత్యసాయి జిల్లా విద్యాధికారి కిష్టప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి పిడిలు, పిఈటిల ఆ ధ్వర్యంలో దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చెన్నకృష్ణ, ఓబులరెడ్డి, బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, డివిజనల్ కోఆర్డినేటర్ లాస్కర్ నాయక్, పిడిలు, పిఈటిలు పాల్గొన్నారు.

## టౌన్‌బ్యాంకు నూతన పాలకవర్గం ఏర్పాటు



నూతనంగా ఎన్నికైన పాలకవర్గం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

తాడిపత్రి కో ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా టౌన్‌బ్యాంక్ చైర్మన్‌గా కుమ్మర రామయ్య, వైస్‌చైర్మన్‌గా సి.మధుసూదన్‌నాయుడు, డైరెక్టర్లుగా గునిరెడ్డి లక్ష్మీప్రసన్న, చల్లా రఘునాథ్, జి.విశ్వనాథ్, టి.రామ్‌ప్రసాద్, పి.ఆదినారాయణ, పోతుల రాజేష్, యాడికి ఫైజ్ అహమ్మద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పప్పుశనగ విత్తనాల కోసం రిజిస్టర్ చేసుకోవాలి

**పుట్లూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

పప్పుశనగ విత్తనాల కోసం రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్టర్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ గురువారం నుండి రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీ పప్పుశనగ విత్తనాలు కొరకు రైతులు ముందస్తు రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. మండలానికి 2200 క్వింటాళ్ల పప్పుశనగ మంజూరైనట్లు ఏఒ తెలిపారు.

## అనధికార లే ఔట్లు క్రమబద్ధీకరణ చేసుకోండి

**- వచ్చే ఏడాది జనవరి 23 వరకు గడువు - మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్**

**కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్

మున్సిపల్ పరిధిలో అనధికార లే ఔట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వచ్చే ఏడాది జనవరి 23 వరకు గవువు పెంచినట్లు మున్సిపల్ కమిషన్ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అనధికార లే ఔట్లు వేసిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కదిరి పురపాలక సంఘం పరిధిలో అనధికార లే ఔట్లు గుర్తించామని, ఇందులో ఇప్పటి వరకు కొంత మంది ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన వారుకూడా దరఖాస్తు చేసుకుని అన్ని ఫీజులు చెల్లిస్తే 10శాతం రాయితీ ఇవ్వడంతో ఓపెన్ స్పేస్ సిఎల్ చార్జీలు వర్తించవన్నారు. ఓపెన్ స్పేస్ అందుబాటులో లేకపోతే 50 శాతం రాయితీతో చెల్లించాల్సిన 14 శాతంలో 7 శాతం మాత్రమే చెల్లించాలన్నారు. వీటితోపాటు ఇతర రాయితీలు ప్రభుత్వం కల్పించిందని, అనుమతి లేని లే ఔట్లలో జరిగే ఇంటి నిర్మాణాలను పురపాలక సంఘం తరుపున ఎటువంటి అనునమతులు ఇవ్వమన్నారు. అలాంటి వారిపై పురపాలక చట్టం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్నిపట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికల విభాగంలో సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

## పంటలును పరిశీలించిన శాస్త్రవేత్తలు



రైతులు వేసిన వేరు సెనగ పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు.

**నల్లచెరువు అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో లోని రైతులు సాగు చేసిన కంది. వేరుశేనుగ. సజ్జ. ఆముదం. మినిమ పంటలును అగ్రికల్చర్ రిసర్చ్ స్టేషన్ ప్రధాన శాస్రవేత్త కదిరి డాక్టర్ భాస్కర్ రెడ్డి. అగ్రికల్చర్ ఎడిఏ సనావుళ్ళ. మండల వ్యవసాయధి కారిని లక్ష్మి ప్రియ తో కలిసి పంటలును పరిశీలించారు కంది వేరు సేనుగ తదితర పంటలు పై రైతులుకు తగు సూచనలు సలహాలు అందించారు. తుఫాన్ ప్రభావం ఉన్నందున పంటలు కోసే విషయంలో జాగ్రత్తలు వహించాలాన్నారు.పంటలును పరిశీలించి రోగ నివారణకు తగు సూచనలు అందించారు.రైతులుకు ఎటువంటి సమస్యలున్న మీ గ్రామ స్థాయిలో ఉన్నా రైతు సేవాకేంద్రాలలో అందుబాటులో ఉన్న సిబ్బందిని సంప్రదించాలని .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో అందిస్తున్న ఎరువులు.మందులును రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది. ఎంపీవోలు రైతన్నలు.పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో వనరులు పెంపుపై రెండవ రోజు కొనసాగిన అవగాహన సదస్సు



ముగింపు సందర్భంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డి ఏ,ఈ ఏలు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండల పరిధిలోనిగ్రామపంచాయతీలల్లో అభివృద్ధి పనులు చేయడం కోసం కావలసిన వనరులను గ్రామసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పెంపొందించుకోవాలని ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలిపారు. బుధవారం మండల పరిషత్, కార్యాలయంలో గ్రామపంచాయతీ సొంత వనరుల పెంపుదల మీద రెండోవ రోజు గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకుశిక్షణాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణా తరగతులలో భాగంగా మొదటి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లో పాల్గొని పంచాయతీలో ఏ విధంగా వనరులను పెంచుకోవచ్చని వివిధ అంశాలపై శిక్షణా ను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వివిధ పన్ను రూపంలోనూ, అదేవిధంగా గ్రామాలలో వనరులు వచ్చేవి ఏమి ఉన్నాయని పరిశీలించి వాటి వలన వనరులను పెంపొందించుకొని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యత గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకే ఉంటుందని కావున గ్రామాలలో ఏ విధంగా ఓనర్లు పెంపొందించుకోవాలని దానిపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య, సావిత్రి శ్రీనివాసులు, ఆశాబి, పంచాయతీ కార్యదర్శులు హిదయతుల్లా, ప్రవీణ్ బాబు, బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ, శ్రీధర్ రావు, సర్దార్ వలి, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, నరేంద్ర, గ్రేడ్ 4 కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయి పోటీలకు అఫ్రిద్

**నంబులపూలకుంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



ఎస్ఎండి అఫ్రిద్

కదిరిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి అండర్-17 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో నాగార్జున స్కూల్ విద్యార్థి ఎస్ఎండి అఫ్రిద్ అద్భుత ప్రతిభ కనబరిచి అండర్-17 విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.నాగరత్నమ్మ విద్యార్థిని అభినందిస్తూ మన విద్యార్థి ప్రతిభతో ముందుకు సాగడం ఎంతో గర్వకారణం అన్నారు. అలాగే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



ఆదినారాయణరెడ్డి (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని చింతమానుపల్లి పంచాయితీ మజరా మల్లెలవాండ్లపల్లికి చెందిన చింత ఆదినారాయణరెడ్డి (52) అను వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. మృతుడు ఆదినారాయణరెడ్డి బుధవారం దాదాపు 3 గంటల సమయంలో గ్రామ సమీపంలో ఓ చెట్టుకు ఉరివేసుకున్నట్లు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు. చెట్టుకు వేలాడుతున్న ఆదినారాయణరెడ్డిని పరిశీలించగా శవమై తేలాడుతున్నాడన్నారు. భార్య సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతునికి వివాహితులైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతికి గల కారణాలు విచారణలో తెలుస్తాయని వెల్లడించారు.

## అధినేతను పెళ్లికి ఆహ్వానించిన తోపుదుర్తి కుటుంబ సభ్యులు



వైఎస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి పెళ్లి పత్రిక అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

నవంబరు 23న రాప్తాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన హెచ్‌పి పెట్రోలు బంకు ఎదురుగా జరిగే వైఎస్సార్‌సిపి నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కూతురు మోక్షిత విష్ణుప్రియా రెడ్డి వివాహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వించాలని తమ అధినేత వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి దంపతులు, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆహ్వానపత్రికను అందజేశారు.

## డిబిటి ఆప్షన్ పై అవగాహన సదస్సు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడి

స్థానిక కృషి భవన్ లో ఫర్టిలైజర్ డీలర్స్ మరియు రైతు సేవా కేంద్ర సిబ్బందికి కొత్తగా మారిన డిబిటి ఆప్షన్స్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని యు.ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ డి.బి.టి లో కొత్తగా మార్పులు వచ్చినాయి కాబట్టి ప్రతి ఒక్క డీలరు కచ్చితంగా ఓటిపి ద్వారా వారి పంటకు కావలసిన సబ్సిడీ ఎరువులను మాత్రమే ఇవ్వవలెను ఎక్కువ మోతాదులో ఒక ఆధార్ పైన ఇవ్వడానికి ఆస్కారం లేదు కాబట్టి ప్రతి డీలరు కచ్చితంగా ఆధార్ బేస్డ్ ఓటిపి మీద మాత్రమే ఎరువులను విక్రయించవలసి ఉంటుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి డీలర్ ఎరువులు విక్రయించేటప్పుడు బిల్లు బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు తప్పకుండా పాటించి జాగ్రత్తలు వహించాలని లేనిచో చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.ఎం.అల్తాఫ్ అలీఖాన్, మండలవ్యవసాయ అధికారి ఎ.వెంకటకుమార్, డీలర్లు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సూక్ష్మపోషక ఆహారంపై అవగాహన సదస్సు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



సూక్ష్మ పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్టులో భాగంగా ఐటీసీ వారి సహకారంతో బుధవారం అనంతపూరం అర్బన్ లోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల ఓల్డ్ టౌన్ నెంబర్ 2 స్కూల్ నందు అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం కి ఐసిడిఎస్, పిడి అరుణకుమారి మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకు కూరలు కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతి రోజు మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు. స్కూల్ హెచ్‌ఎం ఓం కార్,రవి కుమార్ మెడికల్ ఆఫీసర్. అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, డిస్టిక్ కో ఆర్డినేటర్ దరగయ్య ఏఎన్‌ఎం, ఎం ఎల్ హెచ్ పి, పాఠశాల సిబ్బంది మరియు గ్లోబల్ అయోడిన్, డెఫిషన్సీ డిసార్డర్ డే పరంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఐజీడి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు



చెస్ పోటీలకు ఎంపికైన కుషికర్

**నల్లచెరువు అక్టోబర్:29, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17, అండర్14 విభాగాల్లో చెస్ మరియు సెటిల్ పోటీలల్లో ప్రతిభ కనబరిచారు.గత మూడు రోజులు క్రితం మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.సెటిల్ క్రీడ నందు యశ్వంత్,కార్తీక్,గౌస్ విద్యార్థులు ఎంపికయ్యారు.చెస్ క్రీడ నందు విద్యార్థి కులశేఖర్ డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మండల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కృషితో, పట్టుదల మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లా స్థాయిలో జరుగు క్రీడా పోటీలలో గెలుపొంది మంచి విజయం సాధించి పాఠశాల పేరు ప్రతిష్ఠను నిలబెట్టాలని ఆకాంక్షించారు.తమలోని ప్రతిభను గుర్తించి తమకు క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతంగా తమను ఎంపిక చేసిన అధికారులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.డివిజనల్ స్థాయిలో జరుగు పోటీలలో ఇదే స్ఫూర్తితో విజయం సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్, లక్ష్మీనారాయణ, గౌస్ ఖాన్, అశోక్ రెడ్డి, పిడిలు లలిత, ప్రసాద్, పిడిల మండల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠం రెడ్డి

**నల్లచెరువు అక్టోబర్ : 29,ప్రభాతవార్త**



శ్రీకంఠంరెడ్డి

నల్ల చెరువు మండ్నల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లికి చెందిన శ్రీకంఠం రెడ్డిని కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బి.ఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాలతో శ్రీకంఠం రెడ్డిని బూత్ కమిటీ కన్వీనర్‌గా నియ మించినట్లు వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ ముండెం రవి కుమార్ రెడ్డి బుధ వారం ప్రకటన తెలిపారు, ఈ సందర్భంగా బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠం రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బ లోపేతానికి తన వంతు శాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

06ATP27_06ATP27.qxd 29-10-2025 PM 10:48 Page 1



# నేటి నుంచి రాయితీ పప్పుశెనగ విత్తనాలకై రిజిస్ట్రేషన్లు

**-డివిజన్‌కు 4,285 క్వింటాళ్ల పప్పుశెనగ కేటాయింపు**

**-వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ**

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త



ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

రబీ పంట కాలంలో రైతులు సాగు చేసుకోవడానికిగాను ప్రభుత్వం 25 శాతం రాయితీతో అందిస్తున్న పప్పుశెనగ కోసం అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల్లో గురువారం రోజు నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఉరవకొండ డివిజన్‌కు 4,285 క్వింటాళ్ల పప్పుశెనగ కేటాయించారని ఇందులో ఉరవకొండ మండలానికి 2,085 క్వింటాళ్ళు, విడపనకల్లు మండలానికి 1,100 క్వింటాళ్ళు, వజ్రకరూరు మండలానికి 1,100 క్వింటాళ్ళు కేటాయింపు జరిగిందన్నారు. పప్పుశెనగ క్వింటాల్ పూర్తి ధర 7,800 రూపాయలు కాగా 25శాతం రాయితీ 1,950 రూపాయలు పోను రైతు 5,850 రూపాయలు కట్టాల్సి ఉంటుందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు.

# 31న ఉరవకొండలో కోటీ సంతకాల సేకరణ

**-వైఎస్సార్ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షులు కె.మంజునాథరెడ్డి**

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీసీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కె.మంజునాథరెడ్డి

రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో ప్రైవేటుకు అప్పగించాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా ఈనెల 31వ తేదీన ఉరవకొండ పట్టణంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కె.మంజునాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని నిర్మాణంలోవున్న మెడికల్ కాలేజీలపై కేవలం 4,500 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే నిర్మాణాలు పూర్తి అవుతాయని ప్రభుత్వమే చెబుతూ నిధులు లేవని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడటం సరైంది కాదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం ద్వారా రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికి చేపట్టిన కోటి సంతకాల సేకరణలో విద్యార్థులందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నవీన్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు పురుషోత్తం, నాయకులు వినోద్, మహేష్ పాల్గొన్నారు.

# మండలంలో శాస్త్ర వేత్తల పర్యటన

**- పంటలను పరిశీలిస్తున్న శాస్త్ర వేత్తలు**

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారుల బృందం

మొంథా తుఫాన్ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. తుఫాన్ ఉన్న కారణంగా అగళి మండలంలోని ఇనగలూరు పంచాయితీలో జిల్లా వ్యవసాయ పరిశోధన సంస్థ రేకుల కుంట శాస్త్ర వేత్తలు భాస్కర్‌రావు, లక్ష్మణ్ వారితో కలిసి ఏఓ నాగరాజు రాగి, కంది, ఉలవ, పత్తి, వక్క, కనకాంబరం, జొన్న ఇతర పంటలను పరిశీలించారు. పంట పొలాల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరి పత్తి కంది రాగి ఇతర పంటలు పండిస్తున్న రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు అధికంగా నిల్వ ఉండకుండా చిన్న కాలువలను ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. పంటలకు తెగులు సోకకుండా ఒక ఎకరాకు ప్రోఫీ కొనజోల్ 25ఈసి 200 ఎంఎల్ లేదా ఎక్సాకొనజోల్ 5 ఎస్‌పిలకుగాను 400 ఎంఎల్ మేర పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పత్తి రైతులు వర్షం కురుస్తున్నపుడు పత్తి తీయరాదని, తర్వాత పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తరలించాలని సూచించారు. కందిపంటలో కాయలు తొలిచే పురుగు నివారణ కోసం క్లోరోఫైరిఫాస్ 200 ఈసికి 2.5 మి.లీ లేదా స్పైనో సైడ్ 45ఎంహెచ్ 0.3 నీటిని కలిపి వాడాలని తెలిపారు. అవసరాన్ని బట్టి వాతావరణ సూచనలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు ఎరువులు వేయడం కాని మందులు పిచికారి చేయడం కానీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గురువారం యూరియా పంపిణీ

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి వ్యవసాయ సహకార బ్యాంకు కార్యాలయం వద్ద రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేయనున్నట్లు సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, సిఇఓ బోజన్న తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకుని కార్యాలయం వద్దకు రావాలని, సొసైటీలో ప్రస్తుతం 280 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఒక బస్తా 280 రూపాయల ప్రకారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు అవసరమైనన్ని ఎరువులను తెప్పించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందన్నారు.

# పశువులకు ఉచిత గర్భకోశ వ్యాది చికిత్స శిబిరం

వజ్రకరూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని రాగులపాడు గ్రామంలో పశు గణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద బుధవారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పిడతలు, గోమారుతో బాధపడుతున్న పశువులకు పిడతల మందును స్ప్రే చేశారు. కేవలం పెయ్యా దూడలు మాత్రమే కావాలనుకునే రైతులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా వీర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఎదకు రాని పశువులకు ఎన్నిసార్లు సూది వేసిన ఎద కట్టని పశువులకు చికిత్సను అందించారు. 70కి పైగా పాడి పశువులకు గర్భకోశ చికిత్సను అందించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణాధికారి వెంకటేష్, సహాయ సంచాలకులు డాక్టర్ నాగేశ్వరరావు, పద్మనాభం వైద్యులు కృష్ణమూర్తి, హరీష్, శ్రీకాంత్, ఏ హెచ్ ఏ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా విద్యుత్ నియంత్రిక

పరిగి, అక్టోబర్29 (ప్రభాత వార్త):

స్థానిక మండల కేంద్రం లోని పరిగి నుండి పైడేటి కి వేళ్ళు రహదారిలో విద్యుత్ నియంత్రిక ప్రమాదంగా రోడ్ పక్కనే ఉన్న వైనాన్ని చూడవచ్చు దగ్గరనే హై వే (544 ని)ఉన్నందువలన రహదారి అత్యంత రద్దిగా ఉంటుంది ఏమైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు భాద్యులంటూ వాహన చోదకులు ప్రజలు వాపోతున్నారు నియంత్రిక చుట్టూ దగ్గరగా నివాసాలు ఉండడం తో ఎప్పుడు ఏం జరుగుతుందో నన్న భయాందోళనతో ప్రజలు,ఇకనైనా అధికారులు రద్దీ లేని స్థలానికి తరలించాలని ప్రజలు వాహన చోదకులు కోరుకుంటున్నారు.



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

# అధైర్య పడకండి అండగా ఉంటాం..

**- ఆదినారాయణ భౌతిక కాయాన్నికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్, 29 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేసునీత

మండల పరిధి లోని మేడాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ(60) బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత మేడాపురం గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. గతంలో మృతుడు ఆదినారాయణ క్రీ.శే పరిటాల రవీంద్రకు ముఖ్య అనుచరుడుగా ఉంటూ వ్యవసాయపరంగా పరిటాల కుటుంబానికి అండగా ఉండేవారని అయన మరణం చాలా బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు పరిటాల సునీత పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో చోరీ

రామగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



హుండీ పగలగొట్టిన నగదు ఎత్తుకెళ్లిన దృశ్యం





ఆలయపు గేట్లు ధ్వంసం చేసిన దుండగులు

మండలంలో ప్రసిద్ధిచెందిన నససనకోట ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. రాత్రివేళల్లో ఆలయం వద్ద, సమీపానికి ఎవరు వెళ్లరు. అక్కడ సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. ఆలయంలో మూడు హుండీలు ఉండగా అందులో ఒక హుండీని అక్కడి నుంచి గుర్తు తెలియని వ్యక్తులు దూరంగా తీసుకెళ్లి పగలగొట్టి అందులో డబ్బులు, విలువైన వస్తువులను అపహరించుకునివెళ్లారు. భక్తులు హుండీలోకి నగదుతోపాటు బంగారు వస్తువులు కూడా వేస్తుంటారు. రెండు నెలల క్రితం హుండీ లెక్కించగా హుండీలో రూ.2లక్షలకుపైగా ఉండేదని, ప్రస్తుతం 1.5 లక్షలకుపైగా ఉండవచ్చని ఈఓ వెంకటేష్ అంచనా ప్రకారం తెలిపారు. సంఘటన విషయం తెలియగానే రామగిరి సిఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌లు సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. గతంలో కూడా ఆలయంలో జరిగిన చోరీకేసును ఛేదించి చోరీ జరిగిన మొత్తాన్ని రికవరీ చేయించారు.

# సొంత ఆధాయవనరులు పెరిగినప్పుడే పంచాయితీ అభివృద్ధి సాధ్యం

రామగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంపిడిఓ గంగావతి

గ్రామ పంచాయితీలలో సొంత ఆధ్యాయ వనరులు పెరిగినప్పుడే పంచాయితీల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిడిఓ గంగావతి అన్నారు. బుధవారం రామగిరిలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ ఆదాయ వనరులపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముగింపులో ఆమె మాట్లాడారు. పంచాయితీ ఆధాయవనరులు పెంపొందించుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ఇంటి, కొళాయి పన్నులే కాకుండా గ్రామాలలో కమ్యూనిటీ భవనాలు, మార్కెట్‌లు తదితర వాటి నుంచి గ్రామస్తులను కలుపుకుని ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ రాజేంద్ర, సర్పంచులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# శివానగర్ లో రహదారి సమస్య పరిష్కారం

ధర్మవరంటౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త



రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని 8వ వార్డులో దాదాపు 150 కుటుంబాలకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులుపడేవారు. ఈ విషయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ రెండు నెలల క్రితం వార్డులో నిర్వహించిన మీ సమస్యమా బాధ్యత కార్యక్రమంలో స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీంతో పరిటాలశ్రీరామ్ సహకారంతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, వార్డు టీడీపీనాయకులు దగ్గరుండి వంతెన నిర్మాణం చేపట్టి చుట్టుపక్కల ఉన్న పిచ్చిమొక్కలు, మట్టిని తొలగించి రహదారి సౌకర్యాన్ని కల్పించారు. రహదారి సమస్యను పరిష్కరించిన పరిటాలశ్రీరామ్ కు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ధర్మవరంటౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో నవంబరు 2న నిర్వహించే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అద్యక్షులు శీలానాగేంద్ర, కార్యదర్శి జయరాంలు తెలిపారు. బెంగళూర్ నేత్రజ్యోతి కంటి ఆస్పత్రి, యువర్స్ పౌండేషన్ సంయుక్తంగా ఈ ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని వారుతెలిపారు. ఈ మేరకు గురువారం స్వాతిక్లినిక్ లో కంటి వైద్యశిబిరం కరపత్రాలను విడుదల చేశారు. 2న ఆదివారం ఉదయం 5గంటల నుంచి మద్యాహ్నం 12గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రతినెల నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కోశాదికారి వంకదారిమోహన్, వైస్ ప్రసిడెంట్ సుంకుసుకుమార్, జాయింట్ సెక్రటరీ గగ్రే రమేశ్బాబు, పీఆర్ఓ రాధాకృష్ణ, క్యాంపుచైర్మన్ వంకదారి రామచంద్రగుప్తా, సభ్యులు డాక్టర్ బీవీసుబ్బారావు, వైకే శ్రీనివాసులు, కోటేశ్వరరావు, బండ్లపల్లిరంగనాథ్ బండినాగేంద్ర, నాగార్జు నపాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ వైకాపా నుండి టిడిపిలో చేరిక

**- త్వరలో అమరాపురమునకు కృష్ణ జలాలు - మాజీ ఎమ్మెల్సీ**

అమరాపురం అక్టోబర్ 29 సీమవార్త



టిడిపిలో చేరిన దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామంలో కాంగ్రెస్, వైకాపా పార్టీల నుండి హేమావతి, నిద్ర గట్ట, కెంపక్కన హట్టి, గొల్లహరహళ్లి గ్రామాలలోని 100 కుటుంబాలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. హేమావతి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం కాంగ్రెస్, వైకాపా నుండి మాజీసిరికల్చర్ అధికారి నాగరాజ్, వ్యాపారవేత్తరవీంద్ర గుప్తా, గోపాల్ గౌడ్, శ్రీనివాస్,మడప, గంగాధర్, వార్డ్ మెంబర్ శశికుమార్, ఈరన్న, చిత్తన్న తదితరులు పార్టీలో 100 కుటుంబాలతో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగన్ పాలనలో నష్టాల పాలైనట్లు, దక్షిణ భారతదేశంలో20 ఏండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పాలనలో పరిశ్రమలు విరివిగా వచ్చి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మడకశిరపు త్వరలో ఆర్డీవో కార్యాలయంతో పాటు పరిశ్రమలు విరివిగా వస్తాయని, అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు తీసుకుని వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా జలహరితి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. హేమవతి గ్రామాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకున్నట్లు త్వరలో అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. పుట్టపర్తి నుండి హైవే అమరాపురం హేమావతి మీదుగాహిరియూర్ వరకు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ప్రతి నిరుపేదకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా చేపట్టాలని స్థానిక నాయకులకు సూచించారు. పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల క్లస్టర్ కన్వీనర్ లునవీన్ కుమార్, కృష్ణమూర్తి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, క్లస్టర్ కోకన్వీనర్ చెన్నప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, దాదా పీర్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ స్వామి, టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడుగొల్లమారనపల్లి రామచంద్రప్ప, తిప్పజ్జ, తమ్మ రాయప్ప,మాజీ ఎంపిటిసి శివకుమార్, శివన్న, తిమ్మన్న,శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, గిరీష్ రామచంద్రప్ప,మాజీ చైర్మన్ ప్రకాష్, సర్పంచి లోకేష్ ,మహాలింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప, గోపి యాదవ్, దయానంద్,డీలర్ లు తిరుమలేష్, కేకే హట్టి రమేష్ ,గౌడ , నాగరాజు, రంగ టెంపర్, మాజీ డీలర్ చిత్తన్న, మండల సమైక్య అధ్యక్షురాలు సుజాతమ్మటతదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ళు నివారించుకొని పంటలను కాపాడుకోండి

**పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మాధవిలత**

బత్తలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

రైతులు సాగుచేసిన వివిధ పంటలలో తెగుళ్ల నివారించుకునేందుకు పురుగు మందులను పిచికారి చేసుకొని పంటలను కాపాడుకోవాలని కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మాధవి లత సూచించారు. బుధవారం మండలంలోని గంటాపురం గ్రామంలో వేరుశనగ , కంది, మొక్కజొన్న పంటలను కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త మాధవి లత, ధర్మవరం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఎకరాకు వాడవలెనని సూచించారు. వేరుశనగ లో ఆకుమచ్చను గుర్తించి దీని నివారణకు భావిష్టిన్ 200 గ్రాములు ఎకరాకు లేదా హెక్సా కొనజల్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగును గుర్తించి దీని నివారణకు వేప నూనె 1000 మిల్లీలీటర్లు మరియు క్లోరోపైరిపాస్ 500 మిల్లీలీటర్లు కలిపి ఒక ఎకరాకు వాడవలెనని సూచించారు . పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమామెట్టెన్ బెంజోయేట్ 80 గ్రాములుఎకరాకు లేదా స్పైనోసాడ్ 60మిల్లీలీటర్లు ఎకరాకు వాడవలెనన్నారు. మొక్క ఎదుగుదలకు 1 శాతం( 10 గ్రాములు ఒక లీటర్ నీటిలో) 19:19:19 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పంట నమోదు చేసుకొనుటకు రెండు రోజులు మాత్రమే గడువు కలదని ప్రతి రైతు తప్పనిసరిగా తాము సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. మార్కెట్ ధర మద్దతు ధర కంటే తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం రైతుల దగ్గర నుండి మద్దతు ధరతో కొనుగోలు చేయాలంటే రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదును చేయించుకుని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఓబులమ్మ,రామాంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

# పంచాయతీల ఆదాయం పెంపు పై అవగాహన


సోమందేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త



పంచాయతీల ఆదాయం పెంపు పై శిక్షణ తరగతులు

ప్రభుత్వాల నుండి నిధులు, ఆదాయాలు వచ్చి, గ్రామ పంచాయితీల అభివృద్ధి జరుగుతుంది అని, ప్రతి పంచాయతీ లో స్వంత నిధులు ఏర్పాటు చేయడం ఎలా,గ్రామ పంచాయతీ అభివృద్ధి చేయడం ఎలా అని శిక్షణా తరగతులు లో భాగంగా శిక్షణ ఇస్తూ ఆదాయంపై అవగాహన పెంపొందించుకోవాలనీ అధికారులు పేర్కొన్నారు, మండలకేంద్రంలో ని ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సర్పంచులకు, అధికారులకు శిక్షణ నిర్వహించారు, వీలీళి (ఓన్ సోర్సెస్ రెవిన్యూ) పై గ్రామ సర్పంచులకు,కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు, ప్రతి పంచాయతీ లో ఆదాయం వనరులు ఎలా సృష్టించాలి అనే దాని పై వీరికి అవగాహన కల్పించారు ఎంపీడీఓ వెంకటలక్ష్మి, రెండు రోజులు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిరు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు అధికారులు తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్



ఆలయ కార్యనిర్వాహక అధికారితో మాట్లాడుతున్న కమీషనర్

గుంతకల్లు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా బుధవారం మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహ్మద్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజును కలిసి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్‌ను దేవాలయ అధికారులు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎర్రిస్వామి, రామాంజనేయులు ఉన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం

అమరాపురం అక్టోబర్ 29 ప్రభాతవార్త



వైకాపాప్రజా ఉద్యమ దృశ్యం

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామపంచాయితీ నందు వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసి నమెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త వీర లక్కప్ప, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు కాంతరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోకనాథ్ ఆధ్వర్యంలో పంచాయతీ కన్వీనర్ సదానంద గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఈరలక్కప్ప మరియు హలుకూరు కాంత రాజు లు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య, వైద్యం దూరం చేయాలని చూస్తున్నారన్నారు.ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి వీలు లేకుండా పోయిందన్నారు.ప్రైవేటీకరణ ద్వారాపేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని.కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని చూస్తున్నట్లు మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు ఖర్చు చేయరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న,మాజీ డైరెక్టర్ ఈరక్యతరాయప్ప, పంచాయతీ కమిటీ సభ్యులు, నారాయణప్ప, ఊదుగురు నాగరాజు,నిద్రగట్ట మంజునాథ్, చంద్రశేఖర్, రాఘవేంద్ర, మల్లికార్జున,యువరాజు, హనుమంతరాయ,విరక్యాతప్ప, రమేష్, పుట్టప్ప వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తుఫాను ప్రభావంతో రైతులు పంటలపై జాగ్రత్తలు

సోమందేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త



రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రస్తుత పంటలు లో చేపట్టవలసిన వరుస తుఫాను వల్ల ముందు జాగ్రత్త చర్యలు రైతులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు మండలం లోని, గుడిపల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే రామసుబ్బయ్య , మండల వ్యవసాయ అధికారి విజయభారతి ప్రస్తుతము తుఫాను కారణంగా వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియ చేస్తూ.ముఖ్యంగా అధిక వర్షాలకు పొలంలో నీళ్ల నిలిచినట్లయితే బయటకు తీసివేయవలెను. 24 గంటలు కంది పంటలో నీళ్ల నిలబడినట్లయితే కంది చనిపోవడం జరుగుతుంది. కావున దీని నివారణకు వెంటనే నీటిని తీసివేయవలెను. అధిక తేమ ఉన్నప్పుడు పోషకాలు లభ్యం కాక మొక్క ఎదుగుదల క్షీణించును కావున పైపాటుగా ఎరువులు వేయవలెను. అంతేకాకుండా పొటాషియం నైట్రేట్ 5.0 గ్రాములు లీటర్ లేదా 19:19:19 5.0 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను పంట కోత దశకు వచ్చినప్పుడు వర్షాలు ఆగిపోయేంతవరకు ఎటువంటి పరిస్థితుల్లోన కోయరాదు. కంది పంట ప్రస్తుతం మొగ్గ దశలో వేప నూనె 5 మిల్లీమీటర్లు కలిపి పిచికారి చేయవలెను. పూత సమయంలో క్లోరోపైర్పాస్ 2.5 ధ్ర నీటి కలిపి పిచికారి చేయవలెను.వరిలో ఆకు చుట్టూ పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవలెను. సుడి దోమ ఆశించినట్లయితే తూర్పు పడమర కాలిబాటలు తీయవలెను. యూరియా వేయకూడదు. నీరు తీసివేయవలెను. దుబ్బులకు పడేవిధంగా అసిఫేట్ 1.5 గ్రా లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెను.ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు, రామాంజనేయులు , తినివీ అలేఖ్య ,జుబీతి రమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయ వనరుల కల్పన పై శిక్షణ

వజ్రకరూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శులు, సర్పంచులు

గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో శివాజీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణలో భాగంగా ట్రైనర్ డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి పన్నులు, ఫీజులు వసూలు రుసుములు, ఆస్తుల నిర్వహణ గ్రామ అభివృద్ధి కోసం నిధులను సమస్తవంతంగా వినియోగించడంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు సర్పంచులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి వైస్ ఎంపీపీ టిడిపిలో చేరిక....



వైసిపి వైస్ ఎంపిపికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర మండల పరిధిలోని వైసీపీ పార్టీకి చెందిన వైస్ ఎంపీపీ నరసింహమూర్తి, హరే సముద్రం గ్రామానికి చెందిన, హనుమంతరాయప్ప నారాయణప్ప, రమేష్ ,భూతప్ప నాగరాజు, శివమ్మ, 20 కుటుంబాలు వైసిపి పార్టీని విడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరికి పసుపు కండువా కప్పి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాగరాజు, తిప్పేస్వామి , ఎంపీటీసీ హనుమంతరాయప్ప, కరియన్న, జయరాం, నాగేంద్రప్ప, రమేష్,నరసింహమూర్తి నారాయణప్ప,మారుతి ,హరి, మాజీ ఎంపీటీసీ నంజుండ, రామాంజనేయులు నాయకులు పాల్గొన్నారు.

